నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 1 డిసెంబర్ 2025 10 పేజీలు


## జనావాసాల మధ్య...

# వైన్సులకు లైసెన్సు.. మహిళలకు న్యూసెన్సు..!



- నేటి నుండి కొత్త వైన్స్‌లు ప్రారంభం
- న్యూసెన్స్ చేస్తున్నారని పలు వైన్స్‌లపై గతంలో మహిళల ఫిర్యాదులు
- అయినా యాదావిదిగా కొనసాగిన వైన్స్‌లు
- ఈసారైనా మహిళల ఇబ్బందులు తొలగేనా

సూర్య జగిత్యాల ప్రతినిధి

మద్యం దుకాణాలు టెండర్లలో దక్కించుకున్న వారి కొత్త వైన్స్‌లు సోమవారం నుండి ప్రారంభం కాబోతున్నాయి. ఎక్సైజ్ శాఖ కొత్త వైన్స్‌లు ఎక్కడైనా ఏర్పాటు చేసుకునే వేసులుబాటు కల్పించడంతో కొందరు పాత వైన్స్‌లు కొనసాగిన దుకాణాలలోనే వైన్స్ ల ఏర్పాటుకు ప్రయత్నాలు కొనసాగిస్తుండగా మరి కొందరు కొత్త ప్రదేశాల్లో వైన్స్ లను మార్చుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే జిల్లాలో గతంలో పలు వైన్స్ షాపుల ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ముఖ్యంగా మహిళలు



ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే అధికారులు పట్టించుకోక పోవడంతో వైన్స్ లు యదావిధిగా కొనసాగాయి. పాత వైన్స్‌ల గడువు ముగిసి కొత్త వైన్స్‌లు నేటి నుండి ఏర్పాటు చేస్తున్న తరుణంలో వైన్స్‌ల యాజమాన్యాలు ప్రజలకు న్యూసెన్స్ కలిగించకుండా దుకాణాలు ఏర్పాటు చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 71 మద్యం దుకాణాలు ఉండగా ఇటీవల నిర్వహించిన టెండర్ల ద్వారా రెండు సంవత్సరాల కాల పరిమితితో వైన్స్‌లు నిర్వహించుకునుటకు ప్రభుత్వం అనుమతిచ్చింది. 2లో

# కొండగట్టులో భారీ అగ్నిప్రమాదం

- దాదాపు 25దుకాణాలు దగ్ధం
- కోటి పైగా ఆస్తి నష్టం..
- మంటలను అదుపులోకి తీసుకువచ్చిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది



సూర్య మల్యాల

షార్ట్ సర్క్యూట్ తో 25 బొమ్మల దుకాణాలు దగ్ధమైన. జగిత్యాల నుంచి కరీంనగర్ హైవే దిగువ కొండగట్టు స్టేజి సమీపంలో అభయ ఆంజనేయ స్వామి వద్ద వద్ద శనివారం అర్ధ రాత్రి షార్ట్ సర్క్యూట్ కావడంతో 25 బొమ్మల దుకాణాలు దగ్ధమైనట్టు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు మంటలు పెద్ద ఎత్తున ఎగిసి పడంతో చుట్టుపక్కల (మిగతా 2లో)

# ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



సూర్య సారంగాపూర్

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెండవ విడత సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సారంగాపూర్ మండల కేంద్రంతో పాటు రేచ పల్లి, లక్ష్మీదేవి పల్లి ,పెంబట్ల, లచ్చక్కపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల (మిగతా 2లో)

## పార్టీ కోసం కష్టపడ్డ వారికి


# ప్రాధాన్యత ఉంటుంది

- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సూర్య సిరిసిల్ల టౌన్

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి ప్రాధాన్యత ఉంటుందని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటాలని,సిరిసిల్ల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేయాలని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం డిసిసి నూతన జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు,ప్రభుత్వ విప్ (మిగతా 2లో)





## జనావాసాల మధ్య...

# వైన్సులకు లైసెన్స్... మహిళలకు న్యూసెన్స్ ....!

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

**- వైన్స్ నిర్వాహకులు పాటించవలసిన నిబంధనలు**

ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం ఎక్కడ పడితే అక్కడ వైన్స్ లు ఏర్పాటు చేయరాదు. ప్రార్తనా మందిరాలు, ఆసుపత్రులు, విద్యాలయాలకు 100 మీటర్ల దూరాన్ని వైన్స్ నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలి. ఒకవేళ వైన్స్ ముందుగా ఏర్పాటు చేసిన తర్వాత అక్కడ విద్యాలయాలు, ఆసుపత్రులు, ప్రార్థన మందిరాలు నిర్మిస్తే ఎలాంటి ఆంక్షలు వర్తించవు. కాని జిల్లాలో గత వైన్స్ నిర్వాహకులు తమ సేల్స్ పెంచుకోవడం తప్ప నిబంధనలు పాటించలేదన్న విమర్శలున్నాయి. పలు వైన్స్ లపై ప్రజలు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.

**- చుట్టూ బాలికల విద్యాలయాలు....మధ్యలో వైన్స్ లు**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధర్మపురి రోడ్డు వైపు అన్నపూర్ణ చౌరస్తా వద్ద ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బిసి బాలికల కళాశాల వసతి గృహం, ఎస్సి బాలికల కళాశాల వసతి గృహం, ఎస్సి బాలికల వసతి గృహం, బిసి బాలుర వసతి గృహం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లు ఉన్నాయి. ఈ వసతి గృహాలన్నీ 100 మీటర్ల లోపే ఉండగా వీటి మధ్యలో రోడ్డుపై మూడు వైన్స్ లు ఉన్నాయి. సాయంత్రం వేళల్లో మందు బాబులు ఇక్కడి పర్మిట్ రూముల్లోనే మద్యం సేవిస్తుంటారు. దీంతో ఈ ప్రాంతమంతా మందుబాబులతో రద్దీగా ఉంటుంది. ఈ క్రమంలో ఆ ప్రాంతం నుండి వచ్చి పోయే మహిళలు ముఖ్యంగా విద్యార్థినులు, తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని బైపాస్ రోడ్డులో దేవిశ్రీ గార్డెన్ సమీపంలోని వైన్స్ పై పలు సార్లు ప్రజావాణి లో స్థానిక మహిళలు ఫిర్యాదు చేశారు. ధర్మపురి పట్టణంలో బస్ స్టాండ్ ఎదురుగా గల ఓ వైన్స్ కూడా జనావాసాల్లో ఏర్పాటు చేయడం వలన ప్రయాణికులు, స్థానిక మహిళలు కూడా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్టు సమాచారం. అంతే కాకుండా ఒకే



గెజిట్ నంబర్ పై ఒక హోల్ సెల్, ఓ రిటైల్ వైన్స్ నడిపిస్తున్నారని ప్రచారం జరుగుతుంది. ఇలా జిల్లాలోని పలు వైన్స్ దుకాణాల వద్ద మందుబాబుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎక్సైజ్ సూపరిండెంట్ ను ఫోన్ లో వివరణ కోరే ప్రయత్నం చేయగా వారు స్పందించకపోవడం గమనార్హం. పాత మద్యం దుకాణాల కాల పరిమితి ముగిసి నేటి నుండి కొత్త మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తున్న క్రమంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వైన్స్ లు ఏర్పాటు చేసేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# పవర్ ప్లాంట్ లకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకంగా కాదు

## - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పవర్ ప్లాంట్ లకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకంగా కాదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న స్కామ్‌లను ఎండగడుతున్న హరీష్ రావు దిష్టి బొమ్మ దహనం చేయడాన్ని ఖండించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద భూస్కాం బయటపడితే నేడు మరో రూ.50 వేల కోట్ల పవర్ స్కాం వెలుగు చూసింది ఇందులో దాదాపు 30-40% కమీషన్లు దండుకోబోతున్నరని మాజీ మంత్రి ఆరోపించారు. కాంగ్రెస్ సర్కారు తెచ్చిన విద్యుత్తు పాలసీ పచ్చి బూటకం.. చెప్పేదొకటి చేసేది మరొకరిని ఎద్దేవా చేశారు. ఒక మెగావాట్ కాస్ట్ యాదాద్రికి రూ.8.63 కోట్లు, భద్రాద్రికి రూ.9.74 కోట్లు మాత్రమే ఖర్చు



చేసింది. ఎన్టీపీసీ కూడా ఒక మెగావాట్‌కు రూ.12.23 కోట్లు వెచ్చించింది. రేవంత్ సర్కారు నిర్మించబోయే రామగుండం పవర్‌ప్లాంట్ కాస్ట్ పర్ మెగావాట్ రూ.14 కోట్లు అని అంచనా వేశారని, ఇది ఇంతటితో ఆగదని కాస్ట్ మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. కానీ, రామగ ుండం దగ్గర రేవంత్ సర్కారు ప్రతిపాదించిన ప్రాజెక్టుకు మెగావాట్‌కు 14 కోట్లు. ఇది కూడా ఇనిషియల్ కాస్ట్ అని, రామగుండం దగ్గర ఎఫ్‌జీడీ పొల్యూషన్ కంట్రోల్ సిస్టమ్ లేదు. అయినా రూ.14 కోట్లు పెట్టారంటే కాస్ట్ డబుల్ అయిందని అన్నారు. యాద్రాద్రి పవర్‌ప్లాంట్‌ను మేం రూ.7.5 కోట్లతో నిర్మిస్తే మీరు రామగుండాన్ని రూ.14 కోట్లు చేశారు. అది పూర్తయ్యేవరకు రూ.16 కోట్లు అవుతుంది. ఒక్కో మెగావాట్‌కు రూ.7 కోట్లు అధికంగా పెట్టారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన కొత్తలో మార్కెట్లో రూ.5కే యూనిట్ విద్యుత్ లభిస్తుందని చెప్పారని, ఇప్పుడు యూనిట్ విద్యుత్తు కోసం రూ.10కి పైగా వెచ్చిస్తున్నారు ఇదంతా కమీషన్ కోసం కాదా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం పై వస్తున్న అవినీతి ఆరోపణలను రుజువు చేసుకోవాలి కానీ ఈ డైవర్షన్ పాలిటిక్స్ ఏంటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ పవర్ ప్లాంట్ లకు ఎప్పుడూ వ్యతిరేకంగా కాదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలకు వ్యతిరేకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, ఉప్పుగండ్ల నరేందర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రెండో విడత నామినేషన్ల స్వీకరణ

## - 280 వార్డులకు గాను మొదటి రోజు 65 నామినేషన్లు స్వీకరణ

## - 29 గ్రామ పంచాయతీల సర్పంచుల స్థానాలకు మొదటి రోజు 30 నామినేషన్ల స్వీకరణ

**సూర్య - మానకొండూర్ '**

మండలంలో రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. వివిధ గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఆదివారం అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేశారు. మానకొండూర్ మండలంలో 29 గ్రామ పంచా యతీలలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల కోసం పోటీ చేసే అభ్యర్థులు వారి వారి మద్దతుదారులతో వచ్చి నామినేషన్ లు వేశారు. మండలంలో మొత్తం 29 గ్రామపంచాయతీలు ఉండగా మొదటి రోజు 30 నామినేషన్లు దాఖలు అయ్యాయి, 280 వార్డు స్థానాలు ఉండగా 65 నామినేషన్లు వచ్చాయి. ఈ 30న మొదలైన నామినేషన్ల ప్రక్రియ డిసెంబర్ 02వరకు కొనసాగనుంది. నామినేషన్ ల మొదటి రోజు సర్పంచ్ అభ్యర్థులు, వార్డు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. చేశారు. కొండపల్కల సర్పంచ్ అభ్యర్థిగా నాగిశెట్టి రాజేశ్వరి-రాజయ్య, గంగిపల్లి సర్పంచ్ పదవికి వాల అంజత్ రావు, వేగురుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పడాల సత్యనారాయణ గౌడ్, మందల మల్లారెడ్డి, మద్దికుంట సర్పంచ్ అభ్యర్థిగా బుర్ర శ్రీధర్ గౌడ్, రంగపేట గోపు శ్రీనివాస్ రెడ్డి, మందల బక్కారెడ్డి, శ్రీనివాస్ నగర్ ఎరుకల శ్రీని వాస్ గౌడ్, ఈదులగట్టెపల్లి బెడద ప్రభాకర్, ఖాదర్ గూడెం సీత పద్మ, ముంజంపల్లి ఏల్పుగొండ కొంరమ్మ లింగయ్య, దేవంపల్లి టేకుమల్ల అంజయ్య, జీడీ సదయ్య, జగ్గయ్యపల్లి సర్పంచ్ పదవికి పాకాల వందన నామినేషన్లు



దాఖలు చేశారు. నామినేషన్ల కేంద్రాలను తహశీల్దార్ విజయ్ కుమార్, సీఐ సంజీవ్ ఎంపిడిఓ వరలక్ష్మి, ఎంఈఓ మధుసూదన్ చారి, ఎంపిఓ సాగి సతీష్ రావు పరిశీలించారు. పోలీసులు నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, ఎలాంటి అవాంఛనీలు సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ సంజీవ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కొండగట్టులో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు భయాందోళనకు గురయ్యారు పోలీసులు అగ్నిమాపక సిబ్బంది నాలుగు ఫైర్ ఇంజిన్ ద్వార మంటలను పూర్తిగా మంట లను ఆర్పేశారు కోటి పైగా ఆస్తి నష్టం జరిగింది ప్రాణ నష్టం లేదని తెలిపారు ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని బాధితులు కోరారు.

## ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

రిటర్నింగ్ అధికారులకు సూచించారు. అలాగే నామినేషన్ వేసే అభ్యర్థులకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం తోపాటు ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. ఎన్నికల నామినేషన్స్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు ఎస్పీ పాకాల గీత పేర్కొన్నారు. జగిత్యాల డీఎస్పీ రఘు చందర్, జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ లు నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట సారంగాపూర్ తహసిల్దార్ వహీదుద్దీన్, ఎంపీడీవో సలీం, రెవిన్యూ పరిశీలకులు వడ్డేపల్లి వెంకటేశం, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కరొబారులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడ్డ వారికి ప్రాధాన్యత ఉంటుంది

(మొదటి పేజీ తరువాయి)

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన అధ్యక్షుని చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకు ముందు పట్టణంలోని పాత బస్టాండ్ నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహిం చారు. పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ గాంధీ చౌక్ మీదుగా లహరి గ్రాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లాకు వచ్చిన మంత్రికి కాంగ్రెస్ నేతలు గజమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో జిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరాలని స్పష్టం చేశారు. సిరిసిల్ల నేతన్నలకు గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన బిల్లులను చెల్లించామని, నేత కార్మికుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు .సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ మానసికంగా మాత్రమే బలహీన పడ్డదని, అన్ని జిల్లాల్లో కంటే సిరిసిల్లలోనే పార్టీ బలంగా ఉందన్నారు. నూతన అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పై ఇప్పుడు ప్రధాన బాధ్యత ఉందని, అందరినీ కలుపుకొనిపోయి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు హనుమంతరావు మాట్లాడుతూ సిరిసిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే లేదని పద్మశాలీల అధికంగా ఉన్న ప్రాంతంలో సంగీతం శ్రీనివాస్ లాంటి వ్యక్తికి పదవి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ రానున్న ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ప్రకాష్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ చైర్మన్ గా పొన్నం రాజేష్

**సూర్య, చొప్పదండి**



పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ నూతన చైర్మన్ గా పట్టణానికి చెందిన పొన్నం రాజేష్ ఎన్నికయ్యారు. ఆదివారం చొప్పదండి అయ్యప్ప ఆలయంలో నూతన కమిటీ కై ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పొన్నం రాజేష్, మునిగాల సుధాకర్ లో పోటీ పడ్డారు. ఎన్నికల నిర్వహణ అధ్యక్షులు వేంసాని రవీందర్ యాదవ్, గొల్లపల్లి శ్రవణ్ కుమార్, మాజీ చైర్మన్లు నలు మాచు రామకృష్ణ, బొడిగ వెంకటేష్, బొడిగ వెంకన్న, కటకం మల్లికార్జున్, చేపూరి సత్యనారాయణ, పైడ మహేష్, చీకట్ల లచ్చయ్య లు వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో పొన్నం రాజేష్ కు 96 ఓట్లు రాగా, మునిగాల సుధాకర్ కు 74 ఓట్లు పోలయ్యాయి. మునిగాల సుధాకర్ పై పొన్నం రాజేష్ 22 ఓట్లతో గెలుపొందారు. పొన్నం రాజేష్ గతంలోను ఆలయ చైర్మన్ గా పదవీ బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ గా ఎన్నికైన రాజేష్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. అనంతరం కుందూరు శాంతన్ రెడ్డి మాలాధారణ భక్తులకు అయ్యప్ప ఆలయంలో భిక్షా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్ట సత్యనారాయణ, మామిడాల నిరంజన్, పోరండ్ల భాస్కర్, ఏన్నం మునీందర్, దండే రవీందర్, దండే సత్యానందం, మరిమడ్ల రాజిరెడ్డి, పిల్లి ధర్మరాజు, నార్ల నాగరాజు, తాటిపల్లి సతీష్, చల్ల శివారెడ్డి, ఐట్ల మల్లేశం, బైరగోని రవీందర్ తోపాటు పలువురు స్వాములు పాల్గొన్నారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




# కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**- గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని**

**సూర్య,ముస్తాబాద్**



గ్రామాలు అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ రాష్ట్రం కార్యవర్గం సభ్యులు ఎర్రం మహేష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ఎ ఎం ఆర్ గార్డెన్స్ లో మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి విలేకరుల సమావేశంలో ఎర్రం మహేష్ మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎలక్షన్లు బిజెపి బలపరిచిన అభ్యర్థులు గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కేంద్రంలో నరేంద్ర మోడీ పరిపాలనలో గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయి.గ్రామం పంచాయతీలలో జరిగిన సిసి రోడ్లు మరియు ఇతర పనులన్ని కేంద్ర నిధులతోనే జరిగాయాని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల్లో గ్రామాలకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదు.గ్రామాల అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలి.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పైసలు ఇచ్చే ప్రభుత్వం లో పని చేస్తున్న కార్యకర్తలను మీ సర్పంచి అభ్యర్థుల గెలిపించుకోండి.ఒక రూపాయి ఇవ్వని అభ్యర్థులకు ఓటు వేయడం వల్ల గ్రామాలు అభివృద్ధికి కుంటుపడుతుంది. బీజేపీ అభ్యర్థులును గెలిపించి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు స్థానిక పార్లమెంటు సభ్యుడు ప్రత్యేకమైన నిధులతో చెరువతో మీ గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు.గంబీరావుపేట లింగన్న పేట గ్రామాల మధ్య లోలెవెల్ వంతెన ఇప్పటి వరకు నిర్మించని బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అని అన్నారు.కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హన్మంత్ గౌడ్, మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,చిట్టినేని శ్రీనివాస్ రావు, మెంగని మహేందర్,కస్తూరి కార్తీక్ రెడ్డి, కోల కృష్ణ, మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి,చికోటి మహేష్,వరి వెంకటేష్,మీస శంకర్, దీటి సత్యం,పద్మ,గూడ బాల్ రెడ్డి,మహేష్,హరీష్, నరేష్,మీస శ్రీను,వంశీ,వేణు, తదితరులు బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థిని ఎంపిక

**- రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని ఏం. ఆర్తి**

**సూర్య గంభీరావుపేట**



జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ ప్రయివేట్ పాఠశాల విద్యార్థిని ఎం.ఆర్తి ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైంది. ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాల నుంచి గణిత విభాగంలో వినోద భరిత మ్యాథ్స్ ( రీ క్రియేషనల్ మాథ్స్ ) నమూనాను ప్రదర్శించారు. విద్యార్థిని ఆర్తి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య అభినందించి సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థిని ఆర్తి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చేపూరి కిషన్ చాత్రబోయిన దేవరాజు పంతుల వారి పద్మజ యాజమాన్యం నేవూరి కమలాకర్ రెడ్డి బచ్చు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెలమ సంక్షేమ మండలి గృహ సముదాయమును ప్రారంభించిన కేటీఆర్

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల వెలమ సంక్షేమ మండలి అదనపు వసతి గృహంలో గదులను సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు ప్రారంభించారు. సిరిసిల్ల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పద్మనాయక రిక్రియేషన్ హాల్ను సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు ప్రారంభించారు. అనంతరం వెలమ సంక్షేమ మండలి కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. విద్యార్థుల వసతి గృహం ఏర్పాట్లకు తనవంతు సహాయం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్ర మంలో వెలువ సక్షేమ మండలి అధ్యక్షుడు చిక్కాల రామారావు, ఉపాధ్యక్షు లు చీటీ నరసింహారావు, కోశాధికారి వేణుగోపాలరావు,సంయుక్త కార్యదర్శి అనిల్ రావు,కిరణ్ రావు,శ్రీలత,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి

**సూర్య తంగళ్లపల్లి**



గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెళ్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలిం చడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు,మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళుతున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మల్లికార్జున స్వామి వారి కల్యాణంలో రాష్ట్ర ప్రభుత్వ విప్

**సూర్య చందుర్తి**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం నర్సింగపూర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మోహిని కుంట మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం ఆలయఅర్చకులు కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ను సన్మానించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి నాయకులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం యూత్ అధ్యక్షుడిగా పంజాల సతీష్

**సూర్య,ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంట గౌడ సంఘం యూత్ అధ్యక్షుడి గా పంజాల సతీష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఎల్లమ్మ గుడి ఆవరణలో జరిగిన గౌడ సంఘం యూత్ సమావేశం జరిగింది.నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షుడిగా, ముత్యం ప్రశాంత్ ను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.సంఘం అభివృద్ధికై, యువత ఐక్యతకు, సామాజిక సేవ కార్యక్రమాలకు తాము కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు పంజాల సతీష్ తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘఅధ్యక్షులు కొయ్యడ రాజయ్య, సంఘ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య సిరిసిల్ల టౌన్**





ఎనిమిదవ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబలికల వాలీబాల్ క్రీడల్ని ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.వివిధ జిల్లాల నుండి హాజరైన క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం అనంతరం సిరిసిల్ల రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో ఎనిమిదవ రాష్ట్రస్థాయి జూనియర్ బాల బాలికల వాలీబాల్ క్రీడల్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఇట్టి ప్రారంభ కార్యక్రమానికి ప్రభుత్వం ఆది శ్రీనివాస్ హాజరై క్రీడల్ని ప్రారంభించారు.మూడు రోజులపాటు జరిగే క్రీడలకు అన్ని ఏర్పాట్లు చేశారు.డే అండ్ నైట్ మ్యాచ్లు జరిగేలా లైటింగ్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు రెండు పూటల భోజనంతోపాటు ఉదయం అల్పాహారాన్ని అందించేందుకు ఏర్పాటు చేశారు.ఆదివారం రోజున నాలుగు జిల్లాలకు సంబంధించిన వాలీబాల్ క్రీడాకారులతో పోటీలు నిర్వహించారు. ఇట్టి పోటీలు వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చెన్నమనేని శ్రీ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండలకేంద్రానికి చెందిన మర్రిపెల్లి సతీష్ అనే వ్యక్తి నెల రోజుల క్రితం మస్కట్ దేశంలో గుండెపోటుతో మరణించగా అతని కుటుంబ పరిస్థితి దయనీయంగా మారిందని తెలుసుకొని సతీష్ కుటుంబానికి 2000-2001 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లిన సతీష్ గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. సతీష్ మరణంతో అతని తల్లిదండ్రులు భార్య పిల్లల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. సతీష్ ది నిరుపేద కుటుంబం కావడం ఇంటి పెద్ద చనిపోవడం ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మృతుని కుటుంబానికి సహాయం అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గడప వేణు కుమార్, మేకల శ్రీధర్, దర్శనాల ప్రవీణ్, ఆకుల రవి, కాదాసు మహేందర్, ఎ ల్ల గంగాధర్, సిరిపురం మహేందర్, లైసెట్టి గంగాధర్, ఏలేశ్వరం అనిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో నాప్స్ క్లబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్రావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆదివారం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ప్రజలు తమ పార్టీకే అధికంగా మద్దతు ఇస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులకు, కార్య కర్తలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్

**- తక్షణ సాయం కింద కుటుంబానికి 5000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు**

**- ప్రతి కుటుంబానికి ప్రభుత్వం30 లక్షల ఎక్స్గ్రేసియా అందించాలని**

**సూర్య మల్యాల**

దిగువ కొండగట్టు లో షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదంతో 30 కుటుంబాలు బూడిద పాలు అయ్యాయా అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు ఆదివారం మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతోకలిసి బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సకాలంలో స్పందిస్తే ఇంత భారీ ఎత్తున ఆస్తి నష్టం జరిగేది అన్నారు.కొండగట్టులో వరుస ఘటనలు జరుగుతున్న ప్రభుత్వ నిమ్మకు నీరెత్తినట్లు ఉంది.బాధితులు సర్వం కోల్పోయామంటూ ఏడ్చిన తీరు హృదయాన్ని కలచి వేసింది అన్నారు.బాధితుల కుటుంబాలు రానున్న సమ్మక్క సారక్క జాతరను పురస్కరించుకొని సుమారు మూడు నుంచి నాలుగు లక్షల వరకు, వ్యాపార



నిమిత్తం వస్తు సామాగ్రిని కొనుగోలు చేసుకుని, ఉన్న సందర్భంలో నిన్న రాత్రి జరిగిన సంఘటనలో సర్వం కోల్పోయారు. అంతేగాక విద్యార్థుల హాల్ టికెట్లు, విలువైన డాక్యుమెంట్లు, నగదు బంగారం కూడా మంటల్లో కాలిపోయాయి .బాధితులు చెబుతున్న ప్రకారం ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు స్పందించకపోవడం వలన, ఇంత నష్టం జరిగిందని తమతో వాపోయారని అన్నారు. ఇట్టి ప్రమాదంపై సమగ్ర నివేదిక తయారుచేసి ఒక్కొక్క కుటుంబానికి 30 లక్షలు చొప్పున ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వం డిమాండ్ చేశారు బాధిత కుటుంబాలకు ఈ ప్రభుత్వం న్యాయం చేసే వరకు వారికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు అనంతరం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాలకు ఒక్కొ కుటుంబానికి 5000 చొప్పున అందజేశారు.ఈ ప్రమాద సంఘటనపై మాజీ మంత్రి కేటీఆర్ సుంకె రవిశంకర్ గారిని ఆరా తీసి, ఆయన స్పందించిన తీరుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి రామ్మోహన్రావు పోతారం సింగల్ విండో చైర్మన్ సాగర్ రావు ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి దొంతర వేణి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## లండన్‌లో ఘనంగా కేసీఆర్-దీక్షా దివస్

**-కేసీఆర్ శాంతియుత తెలంగాణ పోరాటం ప్రపంచానికే ఆదర్శం,రాబోయే తరాలకు మన తెలంగాణ**

**- కేసీఆర్ చరిత్ర చెప్పడం మన బాధ్యత - ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి**

**సూర్య కోరుట్ల టౌన్**

లండన్‌లో కేసీఆర్ - దీక్షా దివస్ ని ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే శ్రేణులు ఘనంగా నిర్వహించాయి.ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే విభాగం ఉపాధ్యక్షుడు రవి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూకే నలుమూలల నుండి బీ.ఆర్.యస్ నాయకులు తెలంగాణ వాదులు పాల్గొన్నారు.ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే విభాగం అధ్యక్షుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 29,2009 నాడు 'తెలంగాణ వచ్చుడో -కేసీఆర్ సచ్చుడో' అనే నినాదం తో కేసీఆర్ తల పెట్టిన దీక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక కీలక ఘట్టంగా బావించి,ఆ రోజును దీక్ష దివస్ గా జరుపుకుంటున్నా మన్నారు.సీనియర్ బీ.ఆర్.యస్ నాయకులు మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఫౌండర్ రాఘవేంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసే క్రమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి సకల జనులను ఏకం చేసి,శాంతి యుత పోరాటం తో రాష్ట్రాన్ని సాధించి పెట్టిన కేసీఆర్ ఉద్యమ ప్రస్థానం ప్రపంచానికే ఆదర్శమని తెలిపారు.అనంతరం




ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యక్షులు హరి గౌడ్ మరియు రవి కుమార్ మాట్లాడుతూ నాడు భారత స్వాతంత్ర్య ఉద్యమానికి గాంధీజీ ఎంచుకున్న అహింసా పద్దతిని మన తెలంగాణ గాంధీజీ - కేసీఆర్ పాటించి రాష్ట్ర సాధనోద్యమంలో ఎటువంటి హింసకు తావు లేకుండా,శాంతియుత పంథా తో ఏదైన సాధించవచ్చు అనే గొప్ప సందేశాన్ని, అటు భారత దేశ పౌరులకే కాకుండా,ప్రపంచానికే గొప్ప సందేశాన్నీ,మార్గాన్ని చూపిన గొప్ప స్ఫూర్తి దాత నాయకుడు మన కేసీఆర్ అని ప్రశంసించారు.ఉపాధ్యక్షులు సత్యమూర్తి చిలుముల మరియు సతీష్ రెడ్డి మాట్లాడుతూ లండన్ నుండి కెసిఆర్ తలపెట్టిన దీక్ష నుండి నేటి వరకు వారికి మద్దతుగా ఉంటూ చేపట్టిన కార్యక్రమాలని,ఉద్యమ జ్ఞాపకాలని గుర్తు చేసుకున్నారు.కెసిఆర్ నాయకత్వాన్ని బలపర్చడం మన చారిత్రాత్మక అవసరమని,ఎన్నారై బీ.ఆర్.యస్ సెల్ కి ఎప్పటికప్పుడు కెసిఆర్ మరియు యావత్ బీ.ఆర్.యస్ నాయకులు ఇస్తున్న ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు.కెసిఆర్ ఆదేశాల మేరకు నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వారి వెంట ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై బీ.ఆర్.యస్ సెల్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, సీనియర్ బీ.ఆర్.యస్ నాయకులు మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఫౌండర్ రాఘవేంద్ర యాదవ్,ఉపాధ్యక్షులు హరి గౌడ్ నవాపేట్,సతీష్ రెడ్డి గొట్టిముక్కుల,సత్యమూర్తి చిలుకుల,రవి రేటినేని,ప్రధాన కార్యదర్శి రత్నాకర్ కడుదుల,మాజీ అధ్యక్షులు అశోక్ గౌడ్ దూసరి, అడ్వైజరీ బోర్డు వైస్ చైర్మన్ శ్రీకాంత్ జెల్ల,అడ్వైజరీ సభ్యులు దొంతుల వెంకట్ రెడ్డి,కార్యదర్శి - ఐటీ,మీడియా & పీఆర్ రవి ప్రదీప్ పులుసు,కోశాధికారి సురేష్ బుడగం,సోషల్ మీడియా కన్వీనర్స్ అంజన్ రావు,పవన్ కళ్యాణ్,అబ్దుల్ హాజరైన వారిలో వున్నారు.

## కొండగట్టు అగ్ని ప్రమాదం పై కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు బస్టాండ్ సమీపంలో అగ్నిప్రమాదం జరిగి 35 వరకు దుకాణాలు దగ్ధమయ్యి చిరువ్యాపారులు భారీగా నష్టపోయారనే సమాచారం తన మనసును కలచి వేసిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. సమ్మక్క జాతర నేపథ్యంలో వేములవాడ రాజన్నను, కొండగట్టు అంజన్నను భక్తులు దర్శించుకోవడం ఆనవాయితీ. పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆటబొమ్మలు, దేవుళ్ల చిత్రపటాలు సహా అనేక వస్తువులను చిరువ్యాపారులు పెద్ద ఎత్తున కొనుగోలు చేసి ఆయా దుకాణాల్లో నిల్వ ఉంచారు. ఒక్కసారిగా చెలరేగిన మంటల్లో ఆ దుకాణాలు పూర్తిగా కాలిపోయి చిరు వ్యాపారులు కట్టుబట్టలతో మిగిలారు. బాధితులకు ప్రభుత్వం తక్షణసాయంగా రూ.20 వేలు ఇస్తుందని స్థానిక ఎమ్మెల్యే ప్రకటిస్తే రూ.5 వేల సాయం అందజేస్తామని కలెక్టర్ చెప్పారు. అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన చిరువ్యాపారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. వాస్తవ నష్టాన్ని అంచనా వేసి ప్రతి చిరువ్యాపారికి సాయం అందించాలి. నామామాత్రపు సాయంతో చేతులు దులుపుకుంటే వారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వారిపట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలి అన్నారు.

## కొనసాగుతున్న దత్తాత్రేయ స్వామి నవరాత్రి ఉత్సవాలు

**సూర్య ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆవరణలోని శ్రీ దత్తాత్రేయ స్వామి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాలలో బాగంగా ఆదివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ రామలింగేశ్వరస్వామి వారికి రుద్రాభిషేకం, దత్తాత్రేయ స్వామి వారికి రుద్రాబిషేకం, పురుషసూక్తం, లక్షీసూక్తంలతో అబిషేకం, హరతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, ధర్మకర్తల మండలి సభ్యులు ఒజ్జల సౌజన్య నరేందర్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, అర్చకులు విశ్వనాథ శర్మ, బొజ్జ రాజగోపాల్, సాయికుమార్, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## దారి దోపిడి దొంగల అరెస్ట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



దారి దోపిడికి పాల్పడ్డ ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసినట్లు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ తెలిపారు. జగిత్యాలలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. శనివారం అర్ధరాత్రి జగిత్యాల పట్టణ శివారులోని గాంధీ నగర్ వద్ద మంచిర్యాల జిల్లాకు చెందిన డీసీఎం వ్యాన్ డ్రైవర్ శనివారం అర్ధరాత్రి జగిత్యాల శివారులో గాంధీనగర్ వద్ద డీసీఎం వ్యాన్ పార్క్ చేసి ఉంచిన అతని వద్దకు బైక్ పై వచ్చిన ముగ్గురు యువకులు బాధితున్ని గాయపరచి రూ.22 వేల నగదు తో పాటు సెల్ ఫోన్ ఎత్తుకెళ్లారు. బాధితుడు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు 24 గంటలు గడవక ముందే ఇద్దరు నిందితులను వారికి సహకరించిన మరో మైనర్ బాలుడిని పట్టుకున్నారు. నిందితులు అదే ప్రాంతానికి చెందిన ఎర్రం సాయి, నక్క గణేష్ మరొకరు మైనర్ బాలుడు గా గుర్తించారు. వారిని రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. వారి వెంట పట్టణ సీఐ కరుణాకర్ ఉన్నారు

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తెలంగాణ ఉద్యమకారుడు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని అర్పపల్లి గ్రామానికి తెలంగాణ ఉద్యమ కారుడు ఎండబెట్ల ప్రసాద్ అర్పపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు.రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా అర్పపల్లి గ్రామ సర్పంచ్ స్థానానికి తెలంగాణ ఉద్యమ నాయకుడు ఎండబెట్ల ప్రసాద్ నామినేషన్ వేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగా ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ప్రసాద్ మాట్లాడుతూ ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు.గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా, కొండగట్టులో శనివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సుమారుగా 20 దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే అగ్ని ప్రమాద స్థలానికి చేరుకుని, కారణాలను పరిశీలించారు.ప్రమాదం జరిగిన వెంటనే, అగ్నిమాపక పోలీసులు సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని, అత్యవసర సేవలు చేపట్టారు బాధితులను తాత్కాలికంగా స్థానిక పాఠశాలకు తరలించారు. వారికి ఆహారం, వస్త్రాలు, ఇతర సహాయాలు అందించారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రమాదానికి గురైన వారికి ప్రభుత్వం తరపున సహాయం అందజేస్తామని, బాధితులకు నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ప్రమాదం లో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 1 డిసెంబర్ 2025




# రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి

**-సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్**

**- ప్రతి ఉద్యోగి రక్షణ తో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని, ఉత్సాహంగా పని చేయాలని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు ఎల్.వి.సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, మోకాళ్ళ తిరుమలరావు లు పిలుపునిచ్చారు.**

**- సింగరేణి ప్రాంత యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలపడమే లక్ష్యం**

**-"చెమట చుక్కలకు తర్ఫీదు కార్యక్రమ ప్రారంభోత్సవంలో లో సీఎండీ నూనావత్ బలరామ్**

**-కష్టపడితే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు క్లౌడ్ సీల్స్ సీఈవో పల్లె శ్రీనివాస్**

**-సింగరేణిలో మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎండీ నూనావత్ బలరామ్ నాయక్**

సూర్య, సెంటినరీ కాలనీ




సింగరేణి ప్రాంతంలో విద్యావంతులైన యువతీ యువకులను జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దేందుకు సింగరేణి తరఫున కృషి చేస్తున్నట్లు సీఎండీనూనావత్ బలరామ్ నాయక్ తెలిపారు. ముఖ్యంగా దేశ, విదేశాల్లో విద్యా, ఉపాధి అవకాశాలపై అవగాహన, స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల సందేశాల ద్వారా ఉన్నత లక్ష్యాలను ఎంచుకునేలా ప్రేరణ నింపే ందుకు వీలుగా చెమట చుక్కలకు తర్ఫీదు పేరిట వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఆదివారం కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.ఓ.ఎ క్లబ్, రుద్రంపూర్ నందు "చెమట చుక్కలకు తర్ఫీదు" పై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా ఈ కార్యక్రమంలో ద్వారా ప్రతిభావంతులైన యువత వద్దకు విషయ నిపుణులను తీసుకొచ్చి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో నిపుణులు, క్లౌడ్ సీల్స్ సంస్థ సీఈవో శ్రీనివాస్ పల్లె మాట్లాడుతూ.. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో వినూత్నమైనదన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన సత్తా చాటేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. తాను సింగరేణి విశ్రాంత కార్మికుడి బిడ్డనే అని, ఇప్పుడు లండన్‌లోనూ కార్యకలాపాలు నిర్వహించే కంపెనీని నిర్వహిస్తున్నాని తెలిపారు. శ్రమ శక్తికి నైపుణ్యాలను జోడించడం ద్వారా లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుందని స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ&ఎం) ఎం. తిరుమల రావు మాట్లాడారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం, అధికారుల సంఘం నుంచి వాసిరెడ్డి సీతారామయ్య, త్యాగరాజన్, నర్సింహారావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు సభాధ్యక్షత వహించి ప్రారంభోపన్యాసం చేశారు. జిఎం (పర్సనల్ ) జి.వి కిరణ్ కుమార్, ఎస్.ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, డిజిఎం (ఈ&ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, కార్పొరేట్ నుండి డి.జి.ఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఫైనాన్స్ మేనేజర్ ఎం రమేష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవ వార్డు సభ్యులను సన్మానించిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ ఏకగ్రీవమైన వార్డు సభ్యులను ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గొప్పగోని సారయ్య గౌడ్ శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించి అభినందించారు. గ్రామపంచాయతీలోని పదవ వార్డు సభ్యునిగా ఏకగ్రీవమైన ఆవుల తిరుపతి, ఏడవ వార్డులో ఏకగ్రీవమైన ముష్కే స్రవంతి కిరణ్ లను మాజీ ఎంపీపీ స్థానిక నాయకుల సమక్షంలో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ముష్కే రవీందర్, మాజీ వార్డు సభ్యులు చీర ఓదెలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ యువత అధ్యక్షులు నోముల కిరణ్, సీనియర్ నాయకులు కూస సతీష్, కొనుకటి శ్రీకాంత్, బండారి సంపత్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీవాణిలో అలరించిన శీతాకాలపు వినోద కార్యక్రమం

సూర్య యైటింక్లయిన్ కాలనీ




శ్రీవాణి పాఠశాలలో శనివారం నిర్వహించిన శీతాకాలపు వినోద కార్యక్రమం అలరించింది. పాఠశాల కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపల్ గూళ్ల మానస మాట్లాడుతూ చలికాలంలో ఎలాంటి దుస్తులు ధరించాలి, ఎలాంటి ఆహార నియమాలు పాటించాలనే విషయాలను పిల్లలకు వెల్లడిరచారు. శీతాకాలంలో మంచు ప్రదేశాలలో ప్రకృతి ఏ విధంగా ఉంటుందో అలంకరించి చూపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## సాహిత్యంతోనే సామాజిక మార్పు

**- మధురిమలు రూపకర్త ఈర్ల సమ్మయ్య**

సూర్య కాల్వ శ్రీరాంపూర్




సాహిత్యంతోనే సామాజిక మార్పు జరుగుతుందని నూతన తెలుగు లఘు కవితా ప్రక్రియ రూపకర్త ఈర్ల సమ్మయ్య అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాదులోని త్యాగరాయగానసభ భవనంలో రామదాసు కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ రమ్య స్వరూప్ రచించిన 'రమ్య మంజరి, నవవల్లకి' పుస్తకాలను ఆవిష్కరించారు. మధురిమలు అనే నూతన తెలుగు లఘు కవితా ప్రక్రియను ప్రారంభించి, ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని కవుల చేత రచనలు చేయిస్తూ, సాహిత్య సేవ చేస్తున్న ఈర్ల సమ్మయ్యను కార్యక్రమ నిర్వాహకురాలు డాక్టర్ రమ్య స్వరూప్ శాలువా మేమెంటో, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ సాహిత్యం సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే విధంగా సామాజిక చైతన్యాన్ని కలిగించేదిగా ఉండాలన్నారు. అద్భుతమైన మధురిమలు రాసిన రచయిత డాక్టర్ రమ్య స్వరూప్ ని ఈర్ల సమ్మయ్య అభినందించారు. చిన్న వయసులోనే ఆమె చేస్తున్న సాహిత్య సేవను కొనియాడారు. తెలుగు సాహిత్యంలో విశేష ఆదరణ పొందుతున్న మధురిమలు నియమాలను వివరించారు. చందోబద్ధమైన ఈ లఘు కవితా ప్రక్రియలో నాలుగు పాదాలు ఉంటాయని, ప్రతి పాదంలో 7నుంచి 12 వరకు గల అంకెలను ఉపయోగించాలన్నారు. నాలుగు పాదాల్లో సమాన సంఖ్యలో మాత్రలు ఉండాలని, ఒకటి మూడు, రెండు నాలుగు పాదాల్లో ప్రాస ఉండాలని లేదా నాలుగు పాదాల్లో క్రాస్ అనిమ వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో రచనలు చేయాలనుకున్నవారు, ఆసక్తి కలిగిన రచయితలు 9989733035 సంప్రదించాలని ఈర్ల సమ్మయ్య కోరారు.

## ముగిసిన పంచాయితీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ

**- 24 సర్పంచ్ స్థానాలకు 172 నామినేషన్లు**

సూర్య కాల్వ శ్రీరాంపూర్



సెకండ్ ఆర్డినరీ గ్రామపంచాయతీ తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగియడంతో కాల్వ శ్రీరాంపుర్ మండలంలోని ఏడు నామినేషన్ కేంద్రాలలో రిటైరింగ్ అధికారులు నామినేషన్ లను పరిశీలించి అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. మండలంలో 24 గ్రామ పంచాయతీలకు గాను 172 సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు,226 వార్డులకు గాను 490 నామినేషన్లు, 53 సింగిల్ నామినేషన్లు వచ్చినట్టు అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ ఆఫీసర్ రామ్మోహన్ చారి తెలిపారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ ఆఫీసర్ రామ్మోహన్ చారి మాట్లాడుతూ మండలంలో మూడు రోజులపాటు నామినేషన్ ప్రక్రియ కొనసాగిందని నిన్నటితో నామినేషన్ ప్రక్రియ ముగిసిందని 24 గ్రామపంచాయతీలకు 172 నామినేషన్లు 226 వార్డు సభ్యులకు గాను 490 నామినేషన్లు వచ్చాయన్నారు. 53 వార్డులకు ఒకే ఒక నామినేషన్ దాఖలు అయినట్లు వారు తెలిపారు. 30 తేదీన నామినేషన్ కేంద్రాల్లో రిటైరింగ్ అధికారులు నామినేషన్లను పరిశీలించి అభ్యర్థులను జాబితాను విడుదల చేశారన్నారు. ఒకటవ తేదీన ఆప్పిలు, రెండవ తేదీన ఆప్పిళ్లు ల పరిష్కారం, మూడవ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన తోపాటు గుర్తులు కేటాయించడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేందుకు అభ్యర్థులు గ్రామస్తులు సహకరించాలన్నారు.

## రత్నాపూర్ లో నాలుగో వార్డు ఏకగ్రీవం

సూర్య, సెంటినరీ కాలనీ



రత్నాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నాలుగవ వార్డు సభ్యురాలుగా బిఆర్ఎస్ అభ్యర్థి జక్కుల పద్మ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివిరావు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామగుండంకు కొత్త విద్యుత్ ప్లాంట్

**- ఎమ్మెల్యే మక్కాన్సింగ్‌కు యువజన కాంగ్రెస్ నేతల చిరు సన్మానం**

సూర్య యైటింక్లయిన్ కాలనీ



రామగుండం ప్రాంతానికి 13,000 కోట్ల రూపాయల వ్యయంతో 1ఐ800 మెగావాట్ల కొత్త విద్యుత్ ప్లాంట్‌ను తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్, ఎన్ఎస్యూఐ జిల్లా నాయకుడు సందింటి అక్షయ్ క్యాంపు కార్యాలయంలో సన్మానించారు.రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో సాధ్యమైన ఈ ప్రాజెక్టు రామగుండం అభివృద్ధికి తిరుగులేని ముందడుగు అని వారు పేర్కొన్నారు.

## వార్డు సభ్యులను సన్మానించిన నాయకులు

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో (సింగిల్ నామినేషన్) ఏకగ్రీవ వార్డు సభ్యులను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య మాజీ జెడ్పిటిసి లంక సదయ్యలు (సింగిల్ నామినేషన్) ఏకగ్రీవ వార్డు సభ్యులను శాలువాతో సన్మానించి స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జై భీమ్ జై సంవిధాన్ కాంగ్రెస్ తోనే సాధ్యం

## - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య

**సూర్య జగిత్యాల**

కాంగ్రెస్ పార్టీ జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో రాజ్యాంగం పరిరక్షణకు చిత్త శుద్ధితో పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజంగి నందయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆరినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ స్మరణం కార్యక్రమంలో నందయ్య డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. ఈ సందర్భంగా నందయ్య మాట్లాడుతూ భారత రాజ్యంగాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. ప్రపంచంలో దేశాల్లో వారి వారి విశ్వాసాలను బట్టి భగవంతుని తరువాత అంబేద్కర్‌ని కొలుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జై భీమ్...జై సంవిధన్...నినాదంతో రాజ్యాంగం పరిరక్షణకు చిత్త శుద్ధితో పని చేస్తుందని అన్నారు. తాను బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని డి సి సి అధ్యక్షులు గా నియామకం కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం దక్కుతుందని ఉదాహరణ అని స్పష్టం చేశారు. ఈ గొప్ప కార్యక్రమం ప్రతి మండల్ కేంద్రం, గ్రామాల్లో నిర్వహించాలని




కోరారు. ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ని డిసిసి అధ్యక్షులు అభినందించారు. ఈ కార్యక్రంలో తక్కళ్ళ దేవయ్య, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండ శంకర్, అనంతుల కాంతారావు తెలంగాణ శక్తి ఎడిటర్, కాయితీ శ్రీనివాస్ అధ్యక్షులు జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, కల్లేపల్లి దుర్గయ్య తాజా మాజీ కౌన్సిలర్, కంటె అంజయ్య ప్రధాన కార్యదర్శి పట్టణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, బొల్లం ప్రభాకర్, రుద్ర మనోహర్, దాసండ్ల కమలాకర్, దుమాల గంగాధర్ దళిత సంఘాల సీనియర్ నాయకులు జగిత్యాల జిల్లా, సంకె మహేష్, కటుకం రమేష్, మొహమ్మద్ ఫరీద్, అరికిల్ల రాజేష్, బంద్ర మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**సూర్య కరీంనగర్**





కరీంనగర్ రూరల్ మండలం నగురూరు - జూబ్లీ నగర్ దారిలో రోడ్డుపై ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో సుల్తానాబాద్ మండలం సాంబయ్య పల్లికి చెందిన కొమ్మిడి దేవేందర్ రెడ్డి (60) చామనపల్లికి చెందిన దూడెం రఘురాం (33)లు అక్కడికక్కడే మృతి చెందారు. దేవేందర్ రెడ్డి భార్య హైమావతి తోపాటు చామన పెల్లికి చెందిన (20) రమేష్ లకు తీవ్ర గాయాలు కాగా పోలీసులు ఆసుపత్రికి తరలించారు. దేవేందర్ రెడ్డి హైమావతి ద్విచక్ర వాహనంపై నగరూరు నుంచి సాంబయ్య పల్లి వైపు వెళ్తుండగా ఎదురుగా బైక్ పై రఘురాం రమేష్‌లు వస్తున్నారు. ఈ రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని నలుగురు వ్యక్తులు రోడ్డుపై పడగా వెనుకనే వస్తున్న లారీ వారిపై దూసుకుపోయింది. దీంతో నలుగురికి గాయాలయి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు.

# ఎస్టీయూ బలోపేతానికి కృషి

## - ఎస్టీయూ రాష్ట్ర నాయకులు

**సూర్య జగిత్యాల అర్బన్**







రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ)లో వివిధ హోదాలలో సేవలందించిన నాయకులు మచ్చ శంకర్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా, సీర్ణాంచ రవీందర్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, శనిగరపు రవి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.సదానంద గౌడ్, జుట్టు గజేందర్‌లు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధ్యక్షుడు బైరం హరికిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెపు శివరామకృష్ణ నూతనంగా ఎన్నికైన రాష్ట్ర నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. అలాగే, రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సదానంద గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్‌కు తమ జిల్లా నాయకులకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నాయకుల ఎన్నికలతో ఉపాధ్యాయ సంక్షేమం, సంఘ బలోపేతం, సంఘ కార్యకలాపాల విస్తరణలో మరింత వేగం పొందుతుందని జిల్లా నాయకత్వం పేర్కొంది. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రాష్ట్ర బాధ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, జిల్లాలో సంఘ బలోపేతానికి కృషి చేస్తామని తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల కు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో వైభవంగా ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆదివారం స్వామివారి ప్రత్యేక పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం, హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానునికి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అన్నారు. అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం భక్తులు ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ &ఛైర్మెన్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి -స్వాతి, బోనగిరి సురేష్ -రాధ, వేద శరణ్య, జీడిగే వేణు మాధవ్ -వినీత, వాసం హరిత, గాలిపల్లి పరమేష్ -వనిత, సిద్దార్థ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో పాడి గేదే, పందులు మృతి

**సూర్య గంభీరావుపేట**



విద్యుత్ ఘాతంతో పాడి గేదెతో పాటు రెండు పందులు మృతి చెందాయి. ఈ సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గంధ్యాడపు శంకర్ పాడి గేదెలను ఆదివారం ఉదయం రామచెరువు సమీపంలో మేత కోసం తీసుకెళ్లాడు. విద్యుత్ ఎల్టీ వైరు కిందపడి మేత కోసం వెళ్ళిన పాడి గేదే తో పాటు కుర్ర సాయిలు కు చెందిన రెండు పందులు మృత్యువాత పడ్డాయి. సంఘటన స్థలానికి విద్యుత్ అధికారులు చేరుకొని విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. మృతిచెందిన పాడి గేదే విలువ సుమారు రూ.70 వేలు, రెండు పందుల విలువ రూ. 20వేల వరకు ఉంటుందని తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

# మృతుల కుటుంబాలకు"ఫుడ్ కమీషన్ మెంబర్"పరామర్శ

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఉమ్మరవేణి రాజు, తేనుగువానిపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వంచ రవీందర్ రెడ్డి, చొప్పరి బాల్లమల్లు తండ్రి లక్ష్మి నర్సు లు మృతి చెందగా వారి కుటుంబాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ ఓరుగంటి ఆనంద్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చొప్పరి సుధాకర్, బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అక్కర వేణి మురళి, ఎర్ర బాలకిషన్, బాలయ్య, చొప్పరి శ్రీధర్, ఆంజనేయులు, బట్టి చంద్రమౌళి, గొడుగు దేవయ్య, వంచ శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఆరు క్లస్టర్లలో స్థానిక ఎన్నికల నామినేషన్లు

**సూర్య బోయినపల్లి**



స్థానిక సంస్థల ఎన్నికల రెండో విడతలో భాగంగా బోయినపల్లి మండలంలో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ప్రారంభం అయ్యింది. మండలంలో 6 క్లస్టర్లను ఏర్పాటు చేసి పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. అడిషనల్ కలెక్టర్ గడ్డం నగేష్, ఎన్నికల అబ్జర్వర్ రవికుమార్, ఆర్డీఓ రాదాభాయి, వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్‌లు నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. అభ్యర్థులకు సహరించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి క్లస్టర్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. బోయినపల్లి మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉండగా ఆరు క్లస్టర్‌లు ఏర్పాటు చేశారు. మొదటి రోజు సర్పంచ్‌గా పోటీ చేస్తున్న అభ్యర్థులు 36 నామినేషన్ వేశారు వార్డు సభ్యులు 32 నామినేషన్లు వేశారు. అధికారుల వెంట తాసిల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో జయశీల, ఆర్ ఐ మనోజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## - బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

**సూర్య మల్యాల**



మల్యాల మండలం కొండగట్టు దిగు వన కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారిని అను కుని ఉన్న శని వారం అర్ధరాత్రి సుమారు 25 బొమ్మల దుకాణాలు అగ్నికి ఆహుతయ్యా యి. ఆదివారం ఉదయం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే జిల్లా డిసిసి అధ్యక్షులు మేడి పల్లి సత్యం మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో కలిసి ప్రమాద బాధితులను కలిసి అగ్నికి ఆహుతైన దుకాణ సముదాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అగ్నికి ఆహుతైన దుకాణ వ్యాపారులకు తక్షణ సహాయం కింద 20,000 అందజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మళ్లీ వ్యాపారం చేసుకునేందుకు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి మహిళా సంఘం ద్వారా వడ్డీలేని రుణం5 లక్షల రూపాయలను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు దొంగ ఆనంద రెడ్డి మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘనంగా మంత్రి వివేక్ జన్మదిన వేడుకలు

## - లలితమాత ఆలయంలో మంత్రి వివేక్ పేరిట పూజలు

**సూర్య జగిత్యాల రూరల్**



రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ సర్పంచ్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, ఎన్నం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి వివేక్ పుట్టినరోజు పురస్కరించుకొని ఆదివారం జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితమాత ఆలయంలో మంత్రి వివేక్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి నిత్యం పేదలకోసం పరితపించే నాయకుడన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా, ఎమ్మెల్యే, మంత్రిగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి కొనియాడారు. మంత్రి వివేక్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగారాం, మహేష్, రమేష్, శంకర్, మల్లయ్య, తిరుపతి, వనిత, స్వప్న, రోజా, భాగ్య, అపర్ణ, మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి రంగులకు కొత్త దిశ

# ఏషియన్ పెయింట్స్ అనుభవాత్మక స్టోర్లు

సూర్య కరీంనగర్

గృహ అలంకరణ రంగంలో వినియోగదారుల అభిరుచులు వేగంగా మారుతున్న నేపథ్యంలో, మార్కెట్ అవసరాలను ముందుగానే గుర్తించిన ఏషియన్ పెయింట్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అనుభవాత్మక స్టోర్ల విస్తరణకు శ్రీకారం చుట్టింది. రెండు రాష్ట్రాల్లో ఇరవై ఎనిమిది కొత్త కేంద్రాలను ఏర్పాటు చేస్తూ, సంప్రదాయ పెయింట్ రిటైల్ విధానానికి ప్రత్యామ్నాయంగా అనుభూతి ఆధారిత విక్రయ మోడల్‌ను అమలు చేస్తోంది. ఈ కొత్త మోడల్‌లో కేవలం ఉత్పత్తుల విక్రయమే కాకుండా, వినియోగదారుడి నిర్ణయ ప్రక్రియను సులభతరం చేయడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. రంగులు, టెక్స్చర్లు, వాల్‌పేపర్లు, వుడ్ ఫినిష్‌లను ప్రత్యక్షంగా చూసి, తాకి అనుభవించే అవకాశం కల్పించడం ద్వారా కొనుగోలు ముందు అనిశ్చితిని తగ్గించే ప్రయత్నం చేస్తోంది. ఇది వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టే వ్యూహంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రీమియం గృహ అలంకరణ పరిష్కారాలపై పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈ స్టోర్లను మెట్రో నగరాలకే పరిమితం చేయకుండా జిల్లాస్థాయి పట్టణాల్లో



కూడా విస్తరించడం వ్యాపారపరంగా కీలక నిర్ణయంగా మారింది. సిద్ధిపేట, బోధన్, భైంసా, అల్వాల్ వంటి ప్రాంతాలు, అలాగే నెల్లూరు, తణుకు, మార్టూరు, విశాఖపట్నం, విజయనగరం వంటి పట్టణాల్లో ప్రారంభమైన కేంద్రాలు ఈ వ్యూహానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ అనుభవ కేంద్రాల్లో నిపుణులు అందించే మార్గనిర్దేశం, ఆధునిక దృశ్య సాంకేతికత ద్వారా గదుల రూపాన్ని ముందుగా చూపించే సదుపాయం వినియోగదారులకు ప్రత్యేక అనుభూతిని కలిగిస్తోంది. ఉత్పత్తి విక్రయంతోనే సరిపెట్టకుండా, సేవలను కూడా విలువైన భాగంగా మార్చే దిశలో కంపెనీ అడుగులు వేస్తోందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక స్థానిక మార్కెట్లకు అనుగుణంగా ప్రత్యేక ప్రాంతీయ ఉత్పత్తుల ప్యాక్‌లు ప్రవేశపెట్టడం ద్వారా స్థానిక అభిరుచులను గుర్తించినట్లు కంపెనీ స్పష్టం చేస్తోంది. దీని వల్ల ప్రాంతీయ వినియోగదారుల్ని దగ్గర చేసుకోవడంతో పాటు, బ్రాండ్‌పై అనుబంధాన్ని పెంచుకునే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తంగా చూస్తే, ఈ అనుభవాత్మక స్టోర్ల విస్తరణ వ్యూహం ఏషియన్ పెయింట్స్‌ను కేవలం పెయింట్ తయారీదారుగానే కాకుండా, పూర్తి స్థాయి గృహ అలంకరణ భాగస్వామిగా నిలబెట్టే ప్రయత్నంగా భావించవచ్చు. వినియోగదారుడిని కేంద్రంగా పెట్టిన ఈ మోడల్ గృహ అలంకరణ రంగంలో పోటీని మరింత పెంచడంతో పాటు, కొత్త ప్రమాణాలను నెలకొల్పే దిశగా అడుగులు వేస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




## ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన సుడా చైర్మన్

సూర్య కరీంనగర్



ఖాన్‌పూర్ ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో సితార హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం రోగులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఆరోగ్య పరీక్షల ద్వారా సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స తీసుకునే అవకాశం కలుగు తుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో 350 మందికి పైగా పరీక్షలు చేయించుకుని మందులు స్వీకరించారు. కార్యక్రమాన్ని డాక్టర్ జాదవ్ రాజ్ కుమార్, డాక్టర్ వెంకట్ భరద్వాజ్ పర్యవేక్షించారు. స్థానిక నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఇద్దరు అరెస్ట్, ఓ వ్యక్తి పరారీ

సూర్య కరీంనగర్



తిమ్మాపూర్‌లోని తిరుమల హోమ్స్ ప్రాంతంలో గంజాయి కలిగి ఉన్నారనే సమాచారంపై పోలీసులు దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మరో వ్యక్తి పోలీసులను చూసి పారిపోయాడు. నిందితుల వద్ద 110 గ్రాముల గంజాయి, మొబైల్ ఫోన్, రెండు బాంగ్ డబ్బాలు, KTM బైక్ స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారుకోరండ్ల రఘు వర్ధన్ రెడ్డి (21), చింతకింది శ్రీకృష్ణ (19)తిమ్మాపూర్‌లో గదులు అద్దెకు తీసుకొని ఉంటూ, స్థానిక హాస్టల్‌కి చెందిన వ్యక్తి నుండి గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో వెల్లడించారు. గంజాయి సరఫరా చేసిన వ్యక్తి పరారీలో ఉన్నాడు. విద్యార్థులు గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, హాస్టల్ యజమానులు తమ వద్ద ఉండే విద్యార్థులపై కఠిన నిఘా పెట్టాలని పోలీసులు హెచ్చరించారు.

## గ్రామీణ పిల్లల కలలకు దిశ చూపుతున్న బేయర్ 'మేక్ దెమ్ షైన్'

సూర్య కరీంనగర్

గ్రామీణ ప్రాంతాల పిల్లల భవిష్యత్తుకు వెలుగు తీసుకొచ్చేలా బేయర్ సంస్థ 'నాటివో – మేక్ దెమ్ షైన్' అనే కొత్త సామాజిక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అవకాశాల లోపంతో వెనుకబడుతున్న పిల్లల్లో ఆత్మవిశ్వాసం నింపడం, వారి ప్రతిభను వెలికి తీయడమే ఈ కార్యక్రమ లక్ష్యమని సంస్థ తెలిపింది. ప్రతి పిల్లవాడు తన జన్మస్థానాన్ని దాటి ముందుకు సాగగల సామర్థ్యం కలిగినవాడేనన్న భావనతో ఈ శిక్షణా నమూనాను రూపొందించినట్లు బేయర్ స్పష్టం చేసింది. పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా అనుభవాత్మక అభ్యాస పద్ధతుల ద్వారా పిల్లల ఆలోచనా శక్తిని పెంచుతామని పేర్కొంది. ఈ కార్యక్రమంలో భాగంగా భావోద్వేగ సమతుల్యత, స్వీయ అవగాహన పెంపొందించే ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యోగా, సృజనాత్మక అభ్యాసాలు, బృంద కార్యకలాపాల ద్వారా పిల్లల్లో మానసిక దృఢత్వం పెరుగుతోందన్నారు. గ్రామీణాభివృద్ధి రంగంలో అనుభవం కలిగిన ఇంటిగ్రేటర్ ఫౌండేషన్‌తో కలిసి రెండు వారాల పాటు సాగే క్రమబద్ధమైన కార్యక్రమంగా దీనిని అమలు చేస్తున్నారు. తొలి విడతలో వంద మంది పిల్లలను ఎంపిక చేసి శిక్షణ అందిస్తున్నారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా సమాజ మార్పుకు కీలకమని బేయర్ అభిప్రాయపడింది. ప్రతిభ చూపిన పిల్లలను ప్రత్యేకంగా సత్కరించనుండగా, ఈ కార్యక్రమం గ్రామీణ యువతకు ఆశా దీపంగా నిలుస్తోందని పేర్కొంది.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

**- ఎస్సై జి నరేందర్ రెడ్డి**

**- నామినేషన్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు**

సూర్య గన్నేరువరం



గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సర్పంచ్,వార్డు సభ్యుల భ్యర్థులు సహకరించాలని ఎస్సై జి నరేందర్ రెడ్డి అన్నారు. తొలి రోజు నామినేషన్ ప్రక్రియలో భాగంగా నామినేషన్ కేంద్రాల వద్ద ఎస్సై ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళికి అనుకూలంగా ప్రచారం నిర్వహించు కోవాలని, నామినేషన్ ర్యాలీలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అభ్యర్థులు జాగ్రత్త వహించాలని సూచించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## కీ.శే. కోడూరి రవీందర్ స్మారక క్రికెట్ పోటీలు

సూర్య కరీంనగర్




ఇంటర్నేషనల్ ఫోక్ నృత్య కళాకారులు కీ.శే. కోడూరి రవీందర్ స్మారక క్రికెట్ పోటీలు కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. కీ.శే.లు కోడూరి రవీందర్ కుమారులు, క్రికెట్ పోటీ నిర్వాహకులు కోడూరి అంబరీష్, ఏపీపీ చంద్ర, (గోల్డెన్ యూత్) ఆధ్వర్యంలో చేపట్టిన గల్లీ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు 37వ డివిజన్ యూత్ కోసం చేపట్టారు. ఈ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ , ముగింపు కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్, మాజీ మేయర్ సునీల్ రావు, తాజా మాజీ కార్పొరేటర్ వంగల పవన్, రిషి కాన్వెంట్ చైర్మన్ చెన్నప్ప, క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్, జనరల్ సెక్రెటరీ మురళీధర్, టీఎన్జీవో కరీంనగర్ అధ్యక్షులు దారం శ్రీనివాస్, టీజీవో ప్రెసిడెంట్ కాళీ చరణ్, నేషనల్ టీం సీనియర్ క్రికెట్ ప్లేయర్ సుధాకర్ అట్లులు, టిఆర్‌వికేఎస్ ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాష్, కోడూరి హరికృష్ణలు హాజరయ్యారు. ఆదివారం క్రికెట్ పోటీ విన్నర్, రన్నర్‌లకు బహుమతులను అందజేశారు.

## సర్పంచులుగా గెలిపించే బాధ్యత స్థానిక నాయకులదే

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

సూర్య తిమ్మాపూర్



గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసే అభ్యర్థులను గెలిపించే బాధ్యత ఆయా గ్రామాల పార్టీ నాయకులపైననే ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం పోలంపల్లి, నర్సింగపూర్ గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులుగా ఖరారైన బొడిగె జ్ఞానేశ్వరి–కొంయ్య గౌడ్, పెరుక రవీందర్ ఆదివారం మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక నాయకులు, కార్యకర్తల అభిప్రాయాల మేరకు వీరి అభ్యర్థిత్వాలను ఖరారు చేసినట్టు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఎన్నికల బరిలో దిగే అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత స్థానిక నాయకులపైననే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, బొడిగె కొండయ్య, పెరుక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ధర్మ యుద్ధభేరీలో పాల్గొన్న బీసీ నాయకులు

సూర్య కరీంనగర్




హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జరిగిన బీసీల ధర్మ యుద్ధభేరి ధర్నాలో కరీంనగర్ జిల్లా బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు రాకేష్ చారి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు మాట్లా డుతూ బీసీలకు 42% రిజర్వేషన్ల వాగ్దానం చేసి మోసం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 3న హుస్నాబాద్ పర్యటనకు వస్తే నిరసన, రాస్తారోకు, ప్లకార్డులతో అడ్డుకుంటామని హెచ్చరించారు. అలాగే డిసెంబర్ 2న కరీంనగర్ డీసీసీ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో ముట్టడి నిర్వహిస్తామని తెలిపారు.

## మహాపాద యాత్ర స్వాములకు సన్మానం

సూర్య కరీంనగర్



గత నెల అక్టోబర్ 12న కరీంనగర్ నుండి శబరిమలకు గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో బయలుదేరి నాలుగు రాష్ట్రాలు దాటి పులి మెడ నుండి పాదయాత్ర మొదలుకొని కేరళ దేశంలోని హరిహర పుత్రుడైన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని దర్శించుకుని కరీంనగర్ వచ్చిన డి సంపత్ గురు స్వామికి అయ్యప్ప స్వామి దేవాలయంలో గడప నాగరాజు గురుస్వామి. హరీష్ స్వామి. బిట్టు స్వామి. దిలీప్ స్వామి. గురువయ్య స్వామి. రాజేష్ కన్నె స్వాములను మంగళంపల్లి రాజేశ్వర శర్మ గారి ఆధ్వర్యంలో రుద్రాక్ష కృష్ణ, బండారి శ్రవణ్,తిరునగరి రంజిత్, డి రఘురాంరెడ్డి, లండన్ ప్రవీణ్ రెడ్డి, రాగంపేట శ్రీను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# మద్దతుదారుల విజయం కోసం వ్యూహాలు

## - గెలుపు గుర్రాలే లక్ష్యం



**సూర్య, హుజూరాబాద్:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా తమ మద్దతుదారులను గెలిపించుకోవాలనే లక్ష్యంతో " గెలుపు గుర్రాల " కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీల అధిష్టానాలు వ్యూహాలు పన్నుతున్నాయి. హుజూరాబాద్ నియోజకవర్గంలో అధికార పార్టీ మద్దతుదారులను అధిక సంఖ్యలో గెలిపించుకొని తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోవాలని నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ప్రయత్నిస్తుండగా, ప్రజా వ్యతిరేక నిర్ణయాల మూలాంగా ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఆసరా చేసుకుని ప్రజల కొరకు పోరాటం చేసే ప్రతిపక్షంగా బీఆర్ఎస్ మద్దతుదారులను విజయం పొందేలా కృషి చేసి నియోజకవర్గంలో తన పట్టును పెంచుకోవడానికి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి యత్నిస్తున్నారు. కాగా బిజెపి సైతం నియోజకవర్గంలో తన మద్దతు దారులను గెలిపించి పాగా వేయాలని ప్రయత్నం చేస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు హుజూరాబాద్ నియోజకవర్గంలో మూడో విడతలో జరగనున్నాయి. హుజూరాబాద్ మండలంలో 20 సర్పంచ్ స్థానాలు, వీణవంక మండలంలో 26 సర్పంచ్ స్థానాలు, జమ్మికుంట మండలంలో 20 సర్పంచ్ స్థానాలు, ఇల్లందకుంట మండలంలో 18 సర్పంచ్ స్థానాలు ఉన్నాయి. కాగా ఎన్నికల్లో పోటీ చేయడానికి మూడు నుండి నామినేషన్ల స్వీకరణ ఉండడంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, వొడితల ప్రణవ్ బాబు, బండి సంజయ్ కుమార్, ఈటల రాజేందర్ ను తమ అనుచరులతో నామినేషన్లు వేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. కాగా కొన్ని గ్రామాల్లో అధికార పార్టీకి బలమైన అభ్యర్థులు లేకపోవడంతో విజయం కోసం గెలుపు గుర్రాలను వెతుకుతున్నారు. ఇప్పటికిప్పుడు బలమైన అభ్యర్థిని తమ పార్టీలో చేర్చుకోవడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ తన మద్దతుదారులను నిలబెట్టి విజయం సాధించుకోవడానికి పాడి కౌశిక్ రెడ్డి ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు. బిజెపిలో మాత్రం ఈటల వర్గం, బండి వర్గం అభ్యర్థుల విషయంలో కొంత సందిగ్ధత నెలకొంది. బిజెపి తరఫున నిలుచునేవారు ఏ వర్గానికి చెందినవారో ప్రజలకు తెలియాల్సి ఉంది. చాలా మంది అభ్యర్థులు ఎన్నికల్లో తమ విజయం కోసం తాము కష్ట పడతాము కానీ తమకు అధిష్టానం నుండి ఆర్థికంగా సహాయం కావాలని ఆశిస్తున్నారు. అధిష్టానం తమకు హామీ ఇస్తేనే బరిలో ఉంటామని, లేకపోతే ఇప్పుడున్న ఎన్నికల ఖర్చులు తాము తట్టుకోలేమని అంటున్నారు. కానీ అభ్యర్థులకు అధిష్టానం నుండి స్పష్టమైన సంకేతం రాకపోవడంతో పోటీ చేయాలా వద్దా అనే సందిగ్ధంలో పడుతున్నారు. ఎందుకంటే గత సర్పంచ్ ఎన్నికల్లో గెలిచి అప్పుల పాలైన వారు తప్ప కూడబెట్టుకున్న వారు లేరనే విషయం అందరికి తెలియడంతో ఈ విధంగా ఆలోచిస్తున్నారు. రిజర్వేషన్లు కుదరక కొంత మంది... ఆర్థికంగా బలంగా లేకపోవడం వల్ల కొంత మంది.... అధిష్టానం చెప్పినా కూడా పోటీకి విముఖత చూపుతున్నారు. అన్ని రకాలుగా కలిసి ఉండి గెలుపు బాటలో ఉన్న వారిని వెతకడం అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులకు కత్తి మీద సామీల మారుతుంది. నామినేషన్ల స్వీకరణ తేది మరో రెండు రోజుల్లోనే ఉండడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీల అధినాయకుల వ్యూహాలు పన్నడంలో తలమునకలుగా ఉన్నారు. స్థానిక ఎన్నికల్లో పార్టీల బలం కొంత పని చేసినప్పటికి, వ్యక్తి పై కూడా ఆధారపడి ఉంటుంది. ఒక్కొక్కసారి పార్టీ బలం ఉన్నప్పటికి వ్యక్తి పట్ల ప్రజల్లో సరైన భావన లేకపోతే ఎంత ఖర్చు చేసినా అభ్యర్థి ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయి. దీంతో అధిష్టాన వర్గాలు అభ్యర్థుల విషయంలో ఒకటికి పది సార్లు ఆలోచిస్తున్నాయి. ఎవరి వ్యూహాలు ఎలా ఉన్నా ప్రజల మన్ననలు పొందిన వారు మాత్రమే విజయం సాధిస్తారని విషయం అందరికి తెలిసిందే.

# సర్పంచ్ పదవికి తల్లి కూతుళ్ళ పోరు

## విజయం ఎవరిని వరించేనో



**కోరుట్ల సూర్య రూరల్**
కోరుట్ల మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది, గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీకి తల్లీకూతుళ్ళిద్దరూ వేరువేరుగా నామినేషన్ వేసి పోటీకి సిద్ధమయ్యారు గ్రామస్తులు ఈ సంఘటన చూసి ఆశ్చర్యపోయారు. తిమ్మాయిపల్లి మాజీ సర్పంచ్ ఆయన భార్య గంగవ్వ తో టిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయగా కూతురు పల్లెపు సుమ కాంగ్రెస్ నుండి బరిలోకి దిగనుంది నామినేషన్ ఎస్సీ సర్పంచ్ బరిలో దిగారు, సుమ 2017 లో గ్రామంలోని పల్లె అశోక్ ప్రేమించి వివాహం చేసుకుంది, అనంతరం తల్లి కూతుళ్ళ మధ్య రాకపోకలు మాటలుబందు ఆయా అని తెలిసింది. తల్లి బిసి మహిళ టిఆర్ఎస్ నుండి కూతురు బి ఆర్ ఎస్ నుండి ఇద్దరు మధ్య పోరు ప్రారంభమైంది గ్రామంలో సర్పంచ్ పదవి నాలుగు నామినేషన్ రాగా వీరిద్దరి మధ్యనే పోరు ఉందని గ్రామంలో వినికిడి జరుగుతుంది గెలుపు కోసం అందరూ వేచి చూడాల్సిందే .

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

## - 144 గ్రామాలు, 1276 వార్డులకు రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

## - నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో 144 గ్రామాలు, 1276 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో సారంగాపూర్ మండల కేంద్రం, రేచపల్లి, లక్ష్మీదేవిపల్లి గ్రామాలు పోలింగ్ కేంద్రాల్లోని నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల పత్రాలు ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు.నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. డిసెంబర్ 3 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 6 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. రెండవ విడతలో 7 మండలాల్లోని 144 గ్రామాలు, 1276వార్డుల్లో డిసెంబర్ 14 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.

# నామినేషన్ కేంద్రాలు, ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

## - జిల్లెల ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ తనిఖీ

**సూర్య తంగళ్లపల్లి**



గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాలు, చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించి, వాహనాల తనిఖీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లెల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కేంద్రం, తంగళ్ళపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్, తంగళ్ళపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కేంద్రాన్ని పరిశీలించారు. ఆర్ఓ కేంద్రాల్లో అభ్యర్థుల కోసం కల్పించిన సహాయ కేంద్రం, వసతులు పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు.పరిశీలనలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ జయంత్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్‌లో ఘనంగా మహా దివ్య పడిపూజ

**సూర్య, హుజూరాబాద్**

హుజూరాబాద్ పట్టణ శివారులోని పరకాల క్రాస్ రోడ్డులో వాసవి ఇండస్ట్రీస్‌లో ఆదివారం అయ్యప్ప స్వామి మహా దివ్య పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వ్యాపారస్తుడు కాళ్ళ సంతోష్, అనిమ దంపతులు అయ్యప్ప స్వామి దివ్య పడిపూజను కల్లూరు వెంకట్రావు, కన్నన్ దురై రాజ్ గురు స్వాముల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణతో అంగరంగ వైభవంగా జరిగింది. కాగా పూజ ప్రాంగణమంతా అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా శివ రామకృష్ణ, రామానంద భజన మండలిల ఆధ్వర్యంలో భజనలు, కీర్తనలు ఆలపించారు.



# చిన్న ఆలోచనలే పెద్ద ఆవిష్కరణలకు దారితీస్తాయి

**- జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరాం మొండయ్య - రెండవ రోజు బాల వైజ్ఞానిక మేళాకు విశేష స్పందన**

**- అధిక సంఖ్యలో సందర్శించిన పుర ప్రముఖులు**

**సూర్య కరీంనగర్**

విద్యార్థులు పరిసరాలను నిశితంగా గమనిస్తూ కొత్త ఆలోచనల వైపు మనసును మళ్ళించడం ద్వారా నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోయాలని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరాం మొండయ్య పేర్కొన్నారు. శనివారం నుండి మూడు రోజులపాటు కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో జరుగుతున్న బాల వైజ్ఞానిక మేళను ఆదివారం ఆయన సందర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆవిష్కరణలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ చుట్టూ ఉన్న పరిసరాల్లో, సమాజంలో నెలకొన్న సమస్యల్ని గుర్తించడం ద్వారా వాటికి పరిష్కార మార్గాలను



కనుక్కోవడానికి ఆలోచన చేయాలని ఆయన సూచించారు. జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లిలో జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక మేళాకు విశేషణ స్పందన లభిస్తున్నదని, జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 2652 మంది విద్యార్థులు మేళకు వచ్చారన్నారు. సోమవారం చివరి రోజు కాబట్టి మిగతా పాఠశాలల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు సోమవారం రోజున ఈ వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్. భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి, గంగాధర, సైదాపూర్, గన్నేరువరం మండలాల విద్యాశాఖాధికారులు ఆనందం, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, కట్ట రవీంద్రాచారి, రామయ్య, గాజుల రవీందర్, స్తంభంకాడి గంగాధర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బిసిల వాటా కోసం ఐక్య పోరాటం

**- ప్రజాస్వామిక బిసిల ఉద్యమ వేదిక**

**సూర్య, హుజురాబాద్**

అగ్రవర్ణాల దోపిడీకి గురవుతున్న బిసిలను ఐక్యం చేసి వారి వాటాను సాధించుకునే విధంగా ఐక్య పోరాటం చేస్తామని ప్రజాస్వామిక బిసిల ఉద్యమ వేదిక అడహాక్ కమిటి కన్వీనర్ సాదుల రవీందర్ బాబు అన్నారు. ఆదివారం హుజురాబాద్ లో బిసిల వాటా సాధన కోసం ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలను అగ్రవర్ణాలు రాజకీయ అవసరాల కోసం వాడుకొని వదిలేసారని, బిసిలు చైతన్యవంతులు కాకుండా చూశారని అన్నారు. కానీ నాలుగు దశాబ్దాలుగా జరిగిన అగ్రవర్ణాల మోసాలను గ్రహించిన బిసిలు మేల్కొని తమ వాటా కోసం ఐక్య పోరాటానికి సిద్ధమయ్యారని అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని అన్ని రాజకీయ పార్టీలు వాడుకొని మోసం చేశాయని అన్నారు. ప్రస్తుత స్థానిక



సంస్థల ఎన్నికల్లో కేవలం బిసిలకు 17 శాతం మాత్రమే సీట్లు ఇవ్వడం ద్వారా బిసిలు మోసపోయారని అన్నారు. అగ్రవర్ణాలు, ప్రభుత్వ వర్గాలు, రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలను గ్రహిస్తున్న బిసిలు తమ వాటా సాధన కోసం ముందుకు వచ్చాయని, అందుకే ఐక్యంగా వాటా సాధన కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం బిసిల రిజర్వేషన్ల శాతాన్ని తగ్గించినందున దానిని భర్తీ చేయడం కోసం జనరల్ స్థానాల్లో కూడా బిసిలను నిలబెట్టి గెలిపించుకోవాలని అన్నారు. ఇంతకాలం జనరల్ స్థానాలన్ని ఓసీలకు మాత్రమే అనే ఆలోచనలో బిసిలు, అగ్రవర్ణాలు ఉండేవని, కానీ మారుతున్న కాలంలో జనరల్ స్థానంలో బిసిలను నిలబెట్టి గెలిపించుకుంటామని అన్నారు. ఈ దిశగా బిసిలను చైతన్యవంతపరిచి జనరల్ స్థానాల్లో నామినేషన్లు వేయించి గెలిపించుకుంటామని అన్నారు. బిసిల వాటా సాధన కోసం పోరాటంలో పాలుపంచుకునే ఇతర బడుగు, బలహీన వర్గాల నాయకులు సైతం ఉద్యమంలో పాలుపంచుకోవాలని కోరారు. అందరిని కలుపుకొని బిసిల వాటా సాధన చేస్తామని ఆయన అన్నారు. దీనికోసం హుజురాబాద్ లో మరొక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిసి నాయకులు భీమోజు సదానందం, కొలిపాక సారయ్య, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, డాక్టర్ శేఖర్, గోస్కుల ముత్యం రాజు, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిల రిజర్వేషన్ల పై జరుగుతున్న కుట్రలను అడ్డుకుంటాం

**- బిసి జేఏసి**

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రంలో బిసిల రిజర్వేషన్ల పై జరుగుతున్న కుట్రలను నిరసిస్తూ ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిసి జేఏసి ఆధ్వర్యంలో నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన కాలం నుండి బిసిలను అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల కోసమే వాడుకున్నాయని అన్నారు. బిసిలను ఉపయోగించుకొని అగ్రవర్ణాలు తమ రాజకీయ ఆధిపత్యాన్ని నిలబెట్టుకున్నాయని అన్నారు. బిసిలు తాము మోసపోయామని గుర్తించారని, అందుకే ఐక్యంగా 42 శాతం రిజర్వేషన్ల పై ముందుకు వచ్చారని అన్నారు. రాజకీయ అవసరాల కోసం బిసిలను ఉపయోగించుకుంటున్న వారి చర్యలను బయటపెట్టడంతో బిసిల ఐక్యత పెరిగిందన్నారు. అయినా కొన్ని రాజకీయ పార్టీలు బిసిలను ఇప్పటికి మోసం చేస్తూనే ఉన్నాయని అన్నారు. అందుకే బిసిలు ఐక్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో కూడా బిసిలను నిలబెట్టి గెలిపించుకోవడానికి సిద్ధమయ్యారని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం బిసిల లెక్కలను ప్రకటించిన గెజిట్ సక్రమంగా లేదని, చాలా ప్రాంతాల్లో అతి తక్కువ శాతం లో బిసిలకు సీట్లు వచ్చాయని అన్నారు. బిసిలను రాజకీయంగా భూస్థాపితం చేయాలని అగ్రకుల పార్టీలు కుట్రలు పన్నుతున్నారని, రాష్ట్రంలో రెడ్ల రాజ్యం నడుస్తుందని బిసి జేఏసి ఆరోపించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన గెజిట్ శాస్త్రీయంగా లేదని, ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు ఇచ్చిన మాటను అమలు చేయకుండా నమ్మక ద్రోహం అని పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో 46 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 8 జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా 9వ తారీకున పార్లమెంటు ముట్టడి చేపట్టనున్నట్లు వారు తెలిపారు. బిసి జాతీయ నాయకులు జాజుల శ్రీనివాస్ నిర్వహిస్తున్న ధర్మ



యుద్ధ భేరికి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, పట్టణ అధ్యక్షులు సంధ్యల వెంకన్న, ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, వొడ్నాల ప్రభాకర్, తాళ్లపల్లి రమేష్, అఖిలపక్షాల నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, భీమగోని సురేష్ గౌడ్, చీకట్ల సమ్మయ్య గౌడ్, తాళ్లపెల్లి అమరేందర్ గౌడ్, పంజాల రామ్ శంకర్ గౌడ్, గోస్కుల నాగమణి, మధుకర్, పంజాల వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భరతమాత ఫోటోలు పంపిణీ చేసిన జాడి బాల్ రెడ్డి.

**సూర్య రామడుగు**



కరీంనగర్ పట్టణం రేకుర్తి 18వ డివిజన్ ధర్మపురి కాలనీ శాతవాహన కాలనీలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి జన జాగరణ లో భాగంగా కాలనీలో ఇంటింటికి వెళ్లి హిందువుల ఐక్యతను చాటుచు భారత్ మాత ఫోటో ఉన్న స్టిక్కర్ని అతికించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవకులు జాడి బాల్ రెడ్డి అన్నాజీ వినీత్ గోదరి నరేష్ తదితరులు పాల్గొన్నారు..

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు.

**సూర్య రామడుగు**



నరేంద్ర మోడీ 128వ మన్ కీ బాత్ కార్యక్రమంలో 17వ డివిజన్ విద్యానగర్లో బిజెపి నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జి నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మన్ కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. పశ్చిమజోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి కచ్చుమదు బూత్ అధ్యక్షులు శీతాల రమేష్ చంద్ర బండ రాకేష్ చంద్రగిరి వేణు ఈ రెడ్డి తిరుమలరెడ్డి అబ్బిడి మాధవరెడ్డి బొంగోని పరుశురాములు కార్యక్రమాన్ని వీక్షించారు..

## సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(%జదీూజు%)లో తల్లిదండ్రులకు ఆహ్లాదకరమైన ఆటలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (%జదీూజు%)లో చదువుతున్నటు వంటి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఆహ్లాదకరమైన ఆటలు నిర్వహించారు. మొదటగా సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు కనబరిచారు. తదుపరి తల్లిదండ్రులకు ఆహ్లాదకరమైన ఆటల పోటీలు(మ్యూజికల్ చేర్, బ్లాస్ట్ ద బెలూన్, కార్డ్స్ బిల్డింగ్, ట్రెజర్ హంట్, బాల్ రిలే మొదలగునవి) నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ ఎంతో ఉత్సాహంతో ప్రతీ పోటీలో పాల్గొన్న వారికి ఒక బహుమతి, విజేతలుగా నిలిచిన వారికి 1వ, 2వ మరియు 3వ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. తల్లిదండ్రులు, తమ విద్యార్థుల దశలో ఆటలు ఆడి ఉండొచ్చు, ప్రస్తుతం వారికి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటలు నిర్వహించి రోజువారి కార్యక్రమాలనుంచి ఉపశమనం పొందేలా ఉండడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతూ, ఆటలు చక్కగా నిర్వహించినటువంటి ప్రిన్సిపల్ ప్రియదర్శిని గారికి మరియు అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## భారత రాజ్యంగాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

**- డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారత రాజ్యంగాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రపంచంలో దేశాల్లో వారి వారి విశ్వాసాలను బట్టి భగవంతుని తరువాత అంబేద్కర్ ని కొలుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జై భీమ్ జై సంవిధన్ నినాదంతో రాజ్యాంగం పరిరక్షణకు చిత్త శుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రంలో తక్కళ్ళ దేవయ్య మట్టిపూలు పత్రిక సంపాదకులు, బండ శంకర్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, తుల కాంతారావు తెలంగాణ శక్తి ఎడిటర్, కాయితీ శ్రీనివాస్ అధ్యక్షులు జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, కల్లేపల్లి దుర్గయ్య తాజా మాజీ కౌన్సిలర్, కంటె అంజయ్య ప్రధాన కార్యదర్శి పట్టణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, బొల్లం ప్రభాకర్, రుద్ర మనోహర్, దాసండ్ల కమలాకర్, దుమాల గంగాధర్ దళిత సంఘాల సీనియర్ నాయకులు జగిత్యాల జిల్లా, సంకె మహేష్,కటుకం రమేష్, మొహమ్మద్ ఫరీద్,అరికిల్ల రాజేష్, బంద్ర మల్లేశం పాల్గొన్నారు.

# సింగరేణి 2026-27 బొగ్గు టార్గెట్ 72 మిలియన్ టన్నులు

## - ఓసీపీ ల ద్వారా 65 మిలియన్ టన్నులు - అండర్ గ్రౌండ్ ద్వారా 07 మిలియన్ టన్నులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో 2026-27 వ ఆర్థిక సంవత్సరానికి ఏప్రిల్ 01వ తేదీ నుంచి మార్చి 31వ తేదీ వరకు 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని యాజమాన్యం నిర్దేశించింది.సింగరేణి సంస్థలో 25 ఓసీపీలు, 22 అండర్ గ్రౌండ్ లు ఉన్నాయి. కొత్తగూడెంలో వీకే-5 లో 2.50 లక్షల టన్నులు, జెవిఆర్ ఓసీపీ-2 లో 120 లక్షల టన్నులు, కిష్టారం ఓసీపీ లో 28 లక్షల టన్నులు, విక ఓసీపీ లో 20 లక్షల టన్నులు తో మొత్తం కొత్తగూడెం ఏరియా కు 170.50 లక్షల టన్నులు, ఎల్లందు ఏరియా లో జేకే ఓసీపీ లో 15 లక్షల టన్నులు, కోయగూడెం ఓసీపీ-2 లో 30 లక్షల టన్నుల తో మొత్తం ఎల్లందు ఏరియా కు 45 లక్షల టన్నులు, మణుగూరు ఏరియా లో పీకే ఓసీపీ-2 లో 64.50 లక్షల టన్నులు, పీకే ఓసీపీ-4 లో 40 లక్షల టన్నులు, మణుగూరు ఓసీపీ లో 12.30 లక్షల టన్నులు, కొండాపురం లో 2.20 లక్షల టన్నులు తో మొత్తం మణుగూరు ఏరియా కు 119 లక్షల టన్నులు, ఆర్జీ-1 ఏరియా లో జిడికే-1 %ab% 3 ఇంక్లైన్ కు 2 లక్షల టన్నులు, జిడికే-2 %ab% 2ఏ ఇంక్లైన్ కు 2.40 లక్షల టన్నులు, జిడికే-5 ఓసీపీ కు 30 లక్షల టన్నులు, జిడికే-11 ఇంక్లైన్ కు 9.30 లక్షల టన్నులు తో మొత్తం ఆర్జీ-1 ఏరియా కు 43.70 లక్షల టన్నులు, ఆర్జీ-2 ఏరియా లో వకీల్ పల్లి మైన్ లో 3.50 లక్షల టన్నులు, ఓసీపీ-3 లో 32 లక్షల టన్నులు, ఓసీపీ-3 ఎక్సటెన్షన్ ఫేస్-2 లో 63.20 లక్షల టన్నులు తో మొత్తం ఆర్జీ-2 లో 98.70 లక్షల టన్నులు, ఆర్జీ-3 ఏరియా లో ఓసీపీ-2 లో 30 లక్షల టన్నులు, ఓసీపీ-1 లో 15 లక్షల టన్నులు తో మొత్తం ఆర్జీ-3 లో 45 లక్షల టన్నులు, భూపాలపల్లి ఏరియా ఓ కెటికే-1-1ఏ లో 2.50 లక్షల టన్నులు, కెటికే-5 ఇంక్లైన్ లో 3 లక్షల టన్నులు, కెటికే-6 ఇంక్లైన్ లో 1.20 లక్షల టన్నులు, కెటికే ఓసీపీ-2 లో 15 లక్షల టన్నులు, కెటికే-8,8 ఏ లో 4.30 లక్షల టన్నులు, కెటికే ఓసీపీ-3 లో 20 లక్షల టన్నులు తో మొత్తం భూపాలపల్లి ఏరియా కు 46 లక్షల టన్నులు, అడ్రియాల గనిలో 15 లక్షల టన్నులు, బెల్లంపల్లి ఏరియా లో ఖైరగుర ఓసీపీ లో 35 లక్షల టన్నులు, గోలేటి ఓసీపీ లో 5 లక్షల టన్నులు తో మొత్తం బెల్లంపల్లి ఏరియా లో 40 లక్షల టన్నులు, మందమర్రి ఏరియా లో ఎస్ కె మైన్ లో 1.20 లక్షల టన్నులు, కేకే-5 ఇంక్లైన్ లో 2.20 లక్షల టన్నులు, కాసిపేట మైన్ లో 2.40 లక్షల టన్నులు, కాసిపేట-2 మైన్ లో 2 లక్షల టన్నులు, కేకే ఓసీపీ లో 20 లక్షల టన్నులు, ఆర్ కెపి ఓసీపీ లో 5 లక్షల టన్నులు తో మొత్తం మందమర్రి ఏరియా లో 32.80 లక్షల టన్నులు, శ్రీరాంపూర్ ఏరియా లో ఆర్ కె-5 ఇంక్లైన్ లో 2.70 లక్షల టన్నులు, ఆర్ కె-7 ఇంక్లైన్ లో 3.60 లక్షల టన్నులు, ఆర్ కె-ఎన్ టి లో 1.60 లక్షల టన్నులు, ఎస్ ఆర్ పి-1 ఇంక్లైన్ లో 0.80 లక్షల టన్నులు, ఎస్ ఆర్ పి-3,3ఏ ఇంక్లైన్ లో 3.20 లక్షల టన్నులు, ఐకె-1 ఏ ఇంక్లైన్ లో 2.40 లక్షల టన్నులు, ఎస్ ఆర్ పి ఓసీపీ-2 లో 35 లక్షల టన్నులు, ఐకె ఓసీపీ లో 15 లక్షల టన్నులు తో మొత్తం శ్రీరాంపూర్ ఏరియా కు 64.30 లక్షల టన్నుల తో మొత్తం అండర్ గ్రౌండ్ మైన్స్ కు 7 మిలియన్ టన్నులు, ఓసీపీ లకు 65 మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను కేటాయించారు.

### మండలంలో పంచాయతీ ఎన్నికలకు ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ

**- బిఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలు.**

**సూర్య, జూలపల్లి**



మండలంలో పంచాయతీ ఎన్నికల తొలి ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ 4 క్లస్టర్లలో 13 గ్రామాలకు సంబంధించిన అభ్యర్థులనుండి తొలిరోజు 22 నామినేషన్లుసర్పంచ్ అభ్యర్థిత్వానికి,వార్డు మెంబర్లు36 నామినేషన్లు వచ్చినట్లు ఎంపీడీవో పద్మజ తెలిపారు.. రేపటి (2 డిసెంబర్) వరకు నామినేషన్లు స్వీకరణ జరగనుంది. కాగా వడ్కాపూర్,నాగులపల్లె గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థిత్వానికి ఒక్క నామినేషన్ కూడా బోణీ కొట్టలేదు,జూలపల్లిలో సర్పంచ్ అభ్యర్థిత్వానికి నామినేషన్ బోణీ కాలేదు,వార్డు సభ్యులకు 4 నామినేషన్లు దాఖలయ్యాయి. జూలపల్లి క్లస్ట రులో అబ్బాపూర్ గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిత్వానికి దండే వెంకటేశ ్వర్లు తొలి నామినేషన్ సమర్పించారు. కాగా నామినేషన్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసి బిఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలు చేశారు.

### కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ , ఎంసీఎంసి సహాయ కేంద్రం ఏర్పాటు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ సహాయ కేంద్రం ను ఇప్పటికే ప్రారంభించామని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.జగిత్యాల జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు జరుగుతా యని, ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఏవైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ 9666234383 ను సంప్రదించాలని 24x7 సేవల కొరకు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.జిల్లా నోడల్ అధికారులు గా జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. నరేష్, జిల్లా పౌరసంబంధాల అధికారి పి. నరేష్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. భాస్కర్ లను నియమించారని తెలిపారు.

### 'ఖని' లో ఘనంగా మంత్రి వివేక్ జన్మదిన వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**



రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఇక్కడి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ పి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి. ఇక్కడి విఠల్ నగర్ లోని అమ్మ పరివార్ పిల్లల సంరక్షణ కేంద్రంలో వివేక్ వెంకటస్వామి అభిమాని, కాంగ్రెస్ పార్టీ లీడర్ కామ విజయ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు, బ్రెడ్, పౌష్టిక ఆహారం పంపిణీతో పాటు నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ దివంగత మహానేత కాక వెంకటస్వామి ఆశయాలకు అనుగుణంగా మంత్రి వివేక్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని వివరించారు. గతంలో మూతపడిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభింపచేసి ఈ ప్రాంతంలో ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో కల్వల సంజీవ్, బోయిని మల్లేష్ యాదవ్, తిప్పారపు మధు, సురేందర్, హకీమ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని లక్ష్మినగర్ లేబర్ అడ్డా వద్ద దినసరి కూలీలకు అల్పాహారం, నిరుపేద మహిళలకు చీరలు, బ్లాంకెట్లను లయన్స్ డిస్ట్రిక్ట్ పిడిజి ప్రమోద్ కుమార్ రెడ్డి, జోన్ చైర్మన్ పి.మల్లికార్జున్, రీజియన్ చైర్మన్ కజాంపురం రాజేందర్, గోపాల్ రావు సారయ్య పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణ ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ దుబాసి లలిత మల్లేష్ ఆధ్వర్యంలో వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్లు గుమ్మడి కుమారస్వామి, బాబర్ సలీంపాషా, పి.మల్లికార్జున్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాచకొండ కోటేశ్వర్లు, నర్సింగ్ దొర, మధు, జావెద్, తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో సర్పంచ్‌లకు నామినేషన్‌లు ఇవే

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో సర్పంచ్ లకు 159, వార్డ్ మెంబర్ లకు 445 మంది నామినేషన్లు వేశారు. సర్పంచ్ లు ఆదివారంపేట లో 7, బేగంపేట లో 9,బుధవారంపేట లో 7, చందనాపూర్ లో 4, జల్లారం లో 15, కల్వచర్ల లో 13, లద్నాపూర్ లో 11, లొంకకేసారం లో 6, ముస్త్యాల లో 12, నాగేపల్లి లో 6, నవాబుపేట లో 6, పన్నూరు లో 18, పెద్దంపేట లో 4, రాజాపూర్ లో 6, రత్నాపూర్ లో 10, సుందిళ్ల లో 25 నామినేషన్ వేశారు. వార్డు మెంబర్లు ఆదివారంపేట లో 27, బేగంపేట లో 27, బుధవారంపేట లో 25, చందనాపూర్ లో 18, జల్లారం లో 33, కల్వచర్ల లో 34, లద్నాపూర్ లో 32, లొంకకేసారం లో 15, ముస్త్యాల లో 22, నాగేపల్లి లో 30, నవాబుపేట లో 18, పన్నూరు లో 60, పెద్దంపేట లో 13, రాజాపూర్ లో 18, రత్నాపూర్ లో 31, సుందిళ్ల లో 42 మంది నామినేషన్ వేశారు.



### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన యువ నాయకులు.

**సూర్య, సారంగాపూర్**



ఇటీవల నూతనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియామకం అయిన గాజెంగి నందయ్య ను సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు పంపార్తీ రంజిత్ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు.రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

### ద్విచక్ర వాహనాలు ఢీ వ్యక్తికి తీవ్ర గాయాలు

**ఎండపల్లి సూర్య**



ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన కరీంనగర్ రాయపట్నం రాష్ట్ర రహదారిపై మండలంలోని పాశిగామ వద్ద చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వెల్గటూర్ గ్రామానికి చెందిన ఒడ్డే గంగయ్య(55) తన ద్విచక్ర వాహనంపై వెల్గటూర్ వైపు వస్తుండగా మరో ద్విచక్ర వాహనం ఢీ కొనగా గంగయ్యకు తీవ్ర గాయాలయ్యాయి మరో ద్విచక్ర వాహనంపై వస్తున్న మహిళకు స్వల్ప గాయాలు కాగా స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.

### పత్రికా విలేఖరికి పరామర్శ

**ఎండపల్లి సూర్య**



మండల కేంద్రానికి చెందిన నవతెలంగాణ పాత్రికేయులు బొడ్డు రాజేశం గత పది రోజులు క్రితం ప్రమాద వశాతు కాలుకు గాయం కాగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపిటిసి ఎండి బషీర్ ఆదివారం రోజున పరామర్శించారు. ఆయన వెంట దేవి రవీందర్, మంతెన లక్ష్మణ్, రెడ్డి మల్ల తిరుపతి, మంతెన మహేష్, సింహరాజు సత్యనారాయణ, ఎండి ఆజీ, రఘువర్ధన్. తదితరులు ఉన్నారు.

### వినియోగదారుల్లో అవగాహన తప్పనిసరి..

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



వినియోగదారులు తమ హక్కులను గుర్తిస్తే సంస్థల పై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ప్రజా బాంధవి వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లో ప్రజాబాంధవి వినియోగదారుల సంఘము ఆధ్వర్యంలో జరిగిన వినియోగదారుల హక్కులపై జరిగిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడారు. జాగ్రత్తలు వివరిస్తూ మోసాలకు గురయినప్పుడు వినియోగదారుల ఫోరమ్ ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చన్నారు. ఈ సదస్సులో రిటైర్డ్ తహసీల్దార్ పి. సీ. హన్మంత్ రెడ్డి, వివిధ సంఘాల ప్రతినిధులు వెల్మల ప్రకాష్ రావు, ఎం. డీ. యా కూబ్, కట్ట గంగాధర్, మహిళా జేఏ సీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగ%ab% జలజ,తదితరులు పాల్గొన్నారు.

### రెండవ విడత ఎన్నికలకు ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో రెండవ విడత 7 మండలాల్లో 144 గ్రామ పంచాయతీ ఎన్నికలకు 1276 వార్డు స్థానాలకు మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 171, వార్డు మెంబర్ స్థానాలకు 238 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు. సర్పంచ్ స్థానాలకు బీర్పూర్ : 17, జగిత్యాల : 9, జగిత్యాల రూరల్ : 36, కొడిమ్యాల : 33, మల్యాల : 19, రాయికల్ : 39, సారంగాపూర్ : 18, వార్డు మెంబర్ స్థానాలకు బీర్పూర్ : 30, జగిత్యాల : 11, జగిత్యాల రూరల్ : 34, కొడిమ్యాల : 41మల్యాల : 48, రాయికల్ : 45సారంగాపూర్ : 29 నామినేషన్ లు దాఖలయ్యాయి.

### కాంగ్రెస్ సీనియర్ నేత నలుబాల మధు గులాబీ గూటికి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ నలుబాల మధు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. మధు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అభివృద్ధి పనులను చూసి, ఆయన నాయకత్వంలో పనిచేయడానికి ముందుకు వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మధుకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ?ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, కామిడి శ్రీనివాస్ రెడ్డి, మాడ సాధవ రెడ్డి, అనిల్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.